



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబరు 28, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## బిజెపి గూటికి ఓ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే

**కుదిరిన డీల్... ఉప ఎన్నిక అనంతరం చేరిక**

**తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో నందకుమార్ తో మంతనాలు**

**బీజేపీ అగ్రనేతల హామీతో పార్టీలో చేరికకు అంగీకారం**

(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)



మునుగోడు ఉప ఎన్నిక తర్వాత కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగలనుందా?, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరున్న ఓ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వీడి బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం సిద్ధం చేసుకుంటున్నారా?? అంటే అవుననే ఆ పార్టీ వర్గాలే అంటున్నాయి. నగర శివారులోని ఒక నియోజకవర్గం నుండి 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన సదరు మాజీ ఎమ్మెల్యే, ఓటమిపాలైన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈనెల 12, 13, 14 వ తేదీలలో జరిగిన రహస్య సమావేశంలో బిజెపి పెద్దలతో కుదిరిన డీల్ మేరకు సదరు మాజీ ఎమ్మెల్యే హస్తం గూటిని వీడి బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఒక ఫామ్ హౌస్ లో

మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎపిసోడ్ లో నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలులో మధ్యవర్తిగా వ్యవహరించిన నంద కుమారే, ఈ ఆపరేషన్ లో కూడా కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. బిజెపి అగ్ర నేతలు ఇచ్చిన హామీ మేరకు, మునుగోడు ఉప ఎన్నిక అనంతరం సదరు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ ను వీడి తనతోపాటు కాంగ్రెస్ పార్టీకే చెందిన మలక్ పేట ప్రాంతానికి చెందిన ఓ మాజీ కార్పొరేటర్, మరొక బిగ్ కాంట్రాక్టర్ తో కలిసి కమలం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాలే చెబుతున్నాయి .

# ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్

**ముందు ఆయనపైనే కేసులు పెట్టాలి**

**ఫాంహౌసలో దొరికిందంటున్న డబ్బు ఎవరిది?**

**ఆ ఎమ్మెల్యేలను రాణాకు ఎందుకు తీసుకెళ్లలేదు**

**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**

**నేడు యాదగిరిగుట్టకు వస్తా**

**డ్రామాతో సంబంధం లేకుంటే కేసీఆర్ రావాలి**

**తప్పు చేయకపోతే ఆయన ప్రమాణం చేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**



నల్లగొండ: పదవులు ఇస్తామని చెప్పి రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులకు పెద్ద పీట వేసిందే సీఎం కేసీఆర్ అని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల కేసులు పెట్టాలంటే ముందుగా కేసీఆర్‌పైనే పెట్టాలని అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజీనామా చేయించకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుని, ఏ ప్రాతిపదికన వారికి మంత్రి పదవులిచ్చారని కేసీఆర్‌ను నిలదీశారు. ఎంత మంది ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులను చేర్చుకున్నారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే.. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు అంశంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి విచారణ, సీబీఐ దర్యాప్తు కోరాలని డిమాండ్ చేశారు."ఫాంహౌసలో దొరికిందని చెబుతున్న డబ్బు ఎంత..? ఎక్కడి నుంచి తెచ్చారు..? ఆ డబ్బు ఎమ్మెల్యేల నుంచి వచ్చిందా..? కేసీఆర్ ఫాంహౌస్ నుంచి వచ్చిందా..? నలుగురు ఎమ్మెల్యేలను పోలీసు స్టేషన్‌కు ఎందుకు తరలించలేదు..?" అని నిలదీశారు. తమ పార్టీ నేతకు ఫోన్ చేసి టీఆర్ఎసలో చేరాలని కోరడం నైతికతా..? అని మంత్రి కేటీఆర్‌పై మండిపడ్డారు. తమ పార్టీ తరఫున ప్రతినిధిగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఫాంహౌసలో భేటీ అయ్యారంటున్న నందకుమార్.. టీఆర్ఎస్ ఎంపీ సంతోష్‌కుమార్,

2లో

## భారత్ జోడో.. ఆపరేషన్ లోటస్ చోడో!

**జోడో యాత్రను విజయవంతం చేయండి**

**వెంకట్‌రెడ్డి వ్యవహారాన్ని అధిష్ఠానం పరిశీలిస్తోంది: జైరాం రమేశ్**



మహబూబ్‌నగర్, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ గానీ, ఏ నాయకుడు గానీ చేయని రీతిలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని, ఇందులో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ ముఖ్య నేత జైరాం రమేశ్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ లోటస్ చోడోలో భాగమే భారత్ జోడో యాత్ర అని వ్యాఖ్యానించారు. భారత్ జోడో

2లో

## గుజరాత్‌కు ప్రాజెక్టుల పంట

**రూ. 22 వేల కోట్లతో విమానాల ప్లాంట్.. 1.60 లక్షల కోట్లతో సెమీకండక్టర్ల ప్రాజెక్టు**



న్యూఢిల్లీ, : రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్‌కి వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల పంట పండుతోంది. టాటా గ్రూప్, ఎయిర్‌బస్ సంయుక్తంగా వడోదరలో మిలటరీ విమానాల తయారీ ప్లాంట్‌ను ప్రారంభించనున్నాయి. ప్రధాని మోదీ ఆదివారం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు విలువ సుమారు రూ.22 వేల కోట్లు అని రక్షణ శాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్‌కుమార్ వెల్లడించారు. "ఈ సంస్థలతో రక్షణ శాఖ 56 విమానాల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం ఎయిర్‌బస్ సంస్థ వచ్చే ఏడాది నుంచి 2025 వరకు 16 సీ-295 మిలటరీ రవాణా విమానాలను సరఫరా చేస్తుంది. మిగతా 40 విమానాలను మేకిన్ ఇండియాలో భాగంగా టాటా సంస్థ భాగస్వామ్యంతో భారత్‌లోనే తయారు చేస్తుంది. కాగా.. వేదాంత

2లో



2లో

## బీజేపీతో ప్రజాస్వామ్యం ఖూనీ

- **ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ లక్ష్యం**
- **మంత్రి తలసాని విమర్శ**

నాంపల్లి, అక్టోబర్ 27: రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ నేతల లక్ష్యంగా ఉన్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం మునుగోడు నియోజకవర్గం నాం పల్లిలో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ఉన్నంతకాలం బీజేపీ డ్రామాలు సాగవని స్పష్టంచేశారు. రూ.18వేల కోట్ల కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## మహారాష్ట్రలో పాట పచాస్ కరోడ్

**బచ్చూ కడూ 50 కోట్లు తీసుకున్నారు: రాణా**

**నాకొక్కడికేనా.. తలా 50 కోట్లు: బచ్చూ కడూ**


**షిండే వర్గం 'స్వతంత్ర' ఎమ్మెల్యేల కొట్లాట**

**ఉద్ధవ్ సర్కార్ పతనం వెనుక బీజేపీ కుట్ర రట్టు**

**ఏక్‌నాథ్ ప్రభుత్వ కూల్చివేతకూ సిద్ధం: బచ్చూ కడూ**

**సంక్షోభంలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం**

ముంబయి : రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిర పరచడానికి మోదీ-షా ద్వయం చేస్తున్న ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారం ఎంతోకాలం దాగదని తేలిపోయింది. తెలంగాణలో స్వాముల ముసుగులో బీజేపీ బినామీలు చేసిన బ్రోకరిజం బయటపడి 24 గంటలు కాకుండానే.. మహారాష్ట్రలో



**తగ్గిన వరద నీటి ప్రవాహం.. శ్రీశైలంలో డ్యాం గేట్ల మూసివేత**

# భారత్ జోడో.. ఆపరేషన్ లోటస్ చోడో!

(మొదటి పేజీ తరువాయి)

యాత్రలో పాల్గొంటున్న ఆయన.. నారాయణపేట జిల్లా బొందలకుంట వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో మీడియాతో మాట్లాడారు. యాత్ర ప్రారంభమై గురువారం నాటికి 50 రోజులు కాగా, మొత్తం యాత్రలో ఇప్పటికి మూడో వంతు పూర్తయిందని తెలిపారు. తెలంగాణలోని ఎనిమిది జిల్లాల్లో యాత్ర కొనసాగుతుందని, 31న స్థానిక మీడియాతో రాహుల్‌గాంధీ ప్రెస్ మీట్ ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో మోదీ సర్కార్ వచ్చాక ఆర్థిక అసమానతలు, సామాజిక అంతరాలు, రాజకీయ నియంతృత్వం పెరిగిందని, వీటికి వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని వివరించారు. జీఎస్టీతో రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయని, రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో తమకు టీఆర్ఎసతోనే పోటీ అని స్పష్టం చేశారు. కాగా, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యవహారంపై స్పందించాలని కోరగా.. ఆయన నిరాకరించారు. కాంగ్రెసలో ప్రజాస్వామ్యం ఉంటుందని, కానీ..దానికి లక్ష్మణరేఖ కూడా ఉంటుందని అన్నారు. అది దాటినప్పుడు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ విషయాన్ని అధిష్ఠానం పరిశీలిస్తోందని పేర్కొన్నారు.

## తగ్గిన వరద నీటి ప్రవాహం.. శ్రీశైలంలో డ్యాం గేట్ల మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

శ్రీశైల జలాశయానికి వరదనీటి ప్రవాహం తగ్గింది. దీంతో మంగళవారం ఉదయం వరకు నీటిని విడుదల చేసి డ్యాం క్రస్ట్ గేట్లను మూసివేశారు. అదే విధంగా జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 91,806, విద్యుదోత్పత్తి ద్వారా 20,215, సుంకేశుల నుంచి 21,725 క్యూసెక్కుల నీరు విడుదలైంది. సాయంత్రం వరకు రిజర్వాయర్‌కు 86,456 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదయింది. కుడిగట్టు విద్యుదోత్పత్తి కేంద్రం ద్వారా 31,158, ఎడమగట్టు విద్యుదోత్పత్తి కేంద్రం ద్వారా 31,315 క్యూసెక్కుల వరద నీటిని దిగువన ఉన్న సాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేశారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, నీటి నిల్వలు 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 884.60 అడుగుల్లో 213.40 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి.

## గుజరాత్‌కు ప్రాజెక్టుల పంట

(మొదటి పేజీ తరువాయి)

లిమిటెడ్-తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ భాగస్వామ్యంతో రూ. 1.60 లక్షల కోట్ల పెట్టుబడులతో సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ కూడా అహ్మదాబాద్‌లో ఏర్పాటు కానున్న విషయం తెలిసిందే. వాస్తవానికి లక్షకు పైగా కొలువులను సృష్టించే ఈ ప్రాజెక్టు మహారాష్ట్రకు వెళ్లాల్సింది. ఎన్నికల నేపథ్యంలోనే గుజరాత్‌కు మారిందని తెలుస్తోంది.

## నేడు దేశ రాజధానికి సీఎం కేసీఆర్..

హైదరాబాద్: టీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలుకు సాగిన రూ.400 కోట్ల డీల్‌పై.. బీజేపీ పాత్రను ఢిల్లీ వేదికగా సీఎం కేసీఆర్ బయటపెట్టనున్నారా? ఇందుకు సంబంధించిన సరంజామా అంతటినీ సిద్ధం చేసుకున్న ఆయన దేశ రాజధానికి పయనం కానున్నారా? గతంలో ఇతర రాష్ట్రాల్లోని బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చేందుకు కాషాయ దళం సాగించిన ప్రయత్నాలు.. ఢిల్లీలోని ఆప్ సర్కారును పడగొట్టేందుకు ప్రస్తుతం చేస్తున్న ఆపరేషన్‌కు సంబంధించిన 'ఆడియో, వీడియో' ఫుటేజీని దేశమంతటికీ తెలిసేలా చేయనున్నారా? అంటే.. ఔననే అంటున్నాయి టీఆర్ఎస్ పార్టీ వర్గాలు. డీల్‌పై గురువారం పెద్దఎత్తున దుమారం రేగినా కేసీఆర్ వేచి చూద్దామనే ధోరణితో ఉండడం దీనికి సంకేతమని పేర్కొంటున్నాయి. బీజేపీ వారు చెప్పనిచ్చేది చెప్పనిచ్చి.. అందులోని లోపాలను పట్టుకుని పక్కా వాదనతో.. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి సంబంధించిన విషయాన్ని జాతీయ స్థాయిలో బట్టబయలు చేయాలని కేసీఆర్ నిర్ణయించినట్లు చెబుతున్నాయి. ఇందులో బీజేపీ తరఫున వచ్చారంటున్న రామచంద్రభారతి, సింహయాజి స్వామి, నందకుమార్ తమ ఎమ్మెల్యేలకు విసిరిన ప్రలోభాలతో పాటు.. ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చేసిన తీరును కూడా చెప్పిన నేపథ్యంలో ఈ విషయాలు బహిర్గతం చేసేందుకు ఢిల్లీనే సరైన వేదిక అని అధినేత నిర్ణయించారని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యూహంతోనే సీఎం కేసీఆర్ శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నట్లు పేర్కొన్నాయి. కాగా, హస్తినలో సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తదితరులను కేసీఆర్ కలిసే అవకాశాలున్నట్లు వివరించాయి. కాగా, ఓవైపు కేసీఆర్ ఢిల్లీ వెళ్లాలని ఓవైపు నిర్ణయించినట్లు తెలుస్తుండగా.. మరోవైపు తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు విషయంపై మాట్లాడేందుకు ఢిల్లీ బీజేపీ కార్యాలయంలోని ఆ పార్టీ సీనియర్ నేతలెవరూ సిద్ధపలేదు. ఔనా...? అలా జరిగిందా? మాకు తెలియదే? అని ఒక నేత వ్యాఖ్యానించడం గమనార్హం.

అయితే, విషయం జాతీయ మీడియాలో కూడా ప్రసారం కావడంతో సాయంత్రానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్ హైదరాబాద్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. 'ఇదంతా కేసీఆర్ ఆడిన నాటకం. మునుగోడు ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని కట్టుకథ అల్లారు' అని ఛుగ్ చెప్పారు.



# మహారాష్ట్రలో పాట పచాస్ కరోడ్

(మొదటి పేజీ తరువాయి)



చేసింది. ఆ సమయంలో ఠాక్రేపై తిరగబడ్డ ఎమ్మెల్యేలకు బీజేపీ ఇచ్చిన బంపర్ ఆఫర్ల చిట్టా తాజాగా బట్టబయలైంది. దొంగల మధ్య పంపకాల తేడా వచ్చినప్పుడు దొంగతనం బయటపడినట్టుగానే.. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి మద్దతిస్తున్న అత్యంత వివాదాస్పద ఎమ్మెల్యేల వ్యాఖ్యలు బీజేపీ కొనుగోళ్ల బండారాన్ని బయటపెట్టాయి. ప్రహార్ జనశక్తి పార్టీకి చెందిన బచ్చు కదు.. షిండే వెంట అస్సాం వెళ్లడానికి రూ.50 కోట్లు తీసుకొన్నారని స్వతంత్ర ఎమ్మెల్యే రవి రాణా ఆరోపించారు. దీనిపై కదు కూడా తీవ్రంగానే స్పందించారు. షిండే వెంట వెళ్లడానికి.. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బీజేపీ నుంచి తాను రూ.50 కోట్లను తీసుకొని ఉంటే, తనతోపాటు రవి రాణా.. ఇతర ఎమ్మెల్యేలు అందరూ తీసుకొన్నట్టేనని కుండబద్దలు కొట్టారు. ఈ వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రవి రాణా, ఆయన భార్య నవనీత్ రాణా.. గత రంజాన్ పండుగరోజు ఉద్ధవ్ ఠాక్రే ఇంటిముందు హనుమాన్ చాలీసా చదివేందుకు ప్రయత్నించి, శాంతికి విఘాతం కలిగించే యత్నం చేశారన్న కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యమంత్రి షిండే, ఉప ముఖ్యమంత్రి ఫడ్నవిస్.. రాణా చేత క్షమాపణ చెప్పించకపోతే.. ప్రభుత్వం నుంచి తప్పుకొంటానని కూడా బచ్చుకదు హెచ్చరించారు. బచ్చుకదు, రాణా ఇద్దరూ అమరావతి నియోజక వర్గానికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యేలు. ఉద్ధవ్ ఠాక్రే మంత్రివర్గంలో బచ్చుకదు మంత్రిగా కూడా పనిచేశారు. అతివాద నేతగా కూడా ఇతనికి పేరున్నది. అధికారులతో రఫ్‌గా వ్యవహరిస్తారని పేరు. ఈ విషయంలోనే రెండు నెలలు జైలు జీవితాన్ని కూడా గడిపారు.

రవి రాణా తనకు క్షమాపణలు చెప్పడానికి బచ్చు కదు నవంబర్ 1 వరకు గడువు ఇచ్చారు. ఈ లోగా రాణా తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే.. కోర్టులో కేసు కూడా వేస్తానని హెచ్చరించారు. ఈ కేసులో షిండేను, ఫడ్నవిస్‌ను కూడా ప్రతివాదులుగా చేరుస్తానని హెచ్చరించారు. ఒక వేళ తాను డబ్బు తీసుకొని ఉంటే.. మిగతా యాభై మంది తీసుకొన్నట్టేనని.. వారికి డబ్బులు ఎవరి నుంచి వచ్చాయో చెప్పాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. మరోవైపు తన తండ్రితో షిండే వర్గంలోని పలువురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఉద్ధవ్ ఠాక్రే తనయుడు ఆదిత్య ఠాక్రే చెప్తున్నారు. షిండే పరిపాలనపై తీవ్ర అసంతృప్తితో వారు ఉన్నారని ఆదిత్య వ్యాఖ్యానిస్తున్నారు. షిండే వెంట వెళ్లిన వారిలో చాలామంది తమకు మంత్రి పదవులు ఇవ్వలేదని అసంతృప్తితో ఉన్నారు. మొత్తమ్మీద మహారాష్ట్రలో షిండే ప్రభుత్వం దినదిన గండంగా గడుపుతున్నది.

# ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, దానం నాగేందర్, సుభాషరెడ్డి, దాసోజు శ్రవణ్‌లకు సన్నిహితుడని కిషన్‌రెడ్డి తెలిపారు. వారితో ఆయన దిగిన ఫొటోలను ప్రదర్శించారు. ఆయన, తనతో దిగిన ఫోటో చూపించి కిషన్‌రెడ్డి మనిషి అంటే ఎలా..? అని ప్రశ్నించారు. ఇతర పార్టీల ప్రజాప్రతినిధులు పదవులకు రాజీనామా చేసిన తర్వాతే బీజేపీలోకి తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారు. అంతేగానీ, నందకుమార్‌కో మరో స్వామీజీకో చేరికలపై పార్టీ జీపీఏ ఇవ్వలేదని స్పష్టం చేశారు. 'ఆ ముగ్గురిని ఏం చేస్తారో చేసుకోండి.. ఏ జైలుకు పంపుతారో పంపుకోండి..' అని అన్నారు. బీజేపీ బ్రోకరిజం చేసిందంటున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ముందు ఏ పార్టీలో గెలిచారో.. ఎక్కడ మంత్రి అయ్యారో చెప్పారో చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

టీఆర్ఎస్‌వి చిల్లర రాజకీయాలు: సంజయ్

టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బీజేపీ ప్రయత్నించిందని ఆ పార్టీ అసత్య ఆరోపణలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. ఈ విషయంపై ప్రమాణం చేయడానికి తాను శుక్రవారం ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్టకు వస్తానని, ఈ డ్రామాతో సంబంధం లేకుంటే సీఎం కేసీఆర్ రావాలని సవాల్ విసిరారు. మునుగోడు ఉప ఎన్నికపై బీజేపీ చార్జిషీట్‌ను నల్లగొండ జిల్లా మునుగోడులోని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంపీ అర్వింద్ తదితరులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడారు. ఒక్క ఉప ఎన్నిక కోసం టీఆర్ఎస్ ఇన్ని చిల్లర వేషాలు వేస్తోందని అన్నారు. సీఎం స్క్రిప్ట్ ఫెయిలైందని టీఆర్ఎస్ నాయకులే నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కుట్రపై సీబీఐ విచారణ జరగాలని అన్నారు. మొయినాబాద్ ఫాంహౌస్ ఘటనపై విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ తరుణ్‌ఛుగ్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పలుగురు ఎమ్మెల్యేల వాంగ్మూలం కోసం ఎందుకు వారిని ఠాణాకు తరలించలేదని నిలదీశారు. సీజ్ చేసిన డబ్బు ఎక్కడ ఉందని.. ఈ దళారులు ఎవరని ఛుగ్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. యాదగిరి గుట్టకు వచ్చే బండి సంజయ్‌ని అడ్డుకుంటామని యాదగిరిగుట్ట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం యాదగిరిగుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం సిగ్గుచేటని, ఇందుకు పీఠాధిపతులను వాడుకొని వారిని అభాసుపాలు చేసే సంజయ్‌కు నృసింహుడిని దర్శించుకునే అర్హత లేదన్నారు. బండి సంజయ్ శుక్రవారం యాదగిరిగుట్టకు వస్తున్న నేపథ్యంలో అడ్డుకోవడానికి ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు ఐదు వేల మంది టీఆర్ఎస్ శ్రేణులు ఉదయం 7 గంటలకు గుట్టకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# అమిత్ షాకు విపక్ష సీఎంల షాక్

కూడా పంపలేదు. రాష్ట్రాల్లో హోం శాఖను దగ్గరపెట్టుకున్న బీజేపీయేతర సీఎంలలో పినరాయి విజయన్ (కేరళ), భగవంత్ సింగ్ మాన్ (పంజాబ్) మాత్రమే ఈ సదస్సులో పాల్గొన్నారు. టీఆర్ఎస్ పాలనలో ఉన్న తెలంగాణ హోం మంత్రి మహమూద్ అలీ కూడా గైర్హాజరయ్యారు. బీజేడీ పాలనలోని ఒడిశా హోం మంత్రి, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌కు చెందిన హోం మంత్రి సదస్సులో పాల్గొనలేదు. హరియాణాలోని సూరజ్‌ఖండ్‌లో గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన చింతన్ శిబిర్ (మేధో మధన సదస్సు) ప్రారంభమైంది.

అంతర్గత భద్రతతో పాటు, సైబర్ నేరాల నిరోధం, మహిళా, సముద్ర తీర ప్రాంత భద్రతపై చర్చించనున్నారు. కాగా, నేరాల నిరోధం కేంద్ర, రాష్ట్రాల సంయుక్త బాధ్యత అని ప్రారంభ ఉపన్యాసంలో అమిత్ షా పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని సమర్థంగా నిరోధించామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు నక్సలిజం ప్రబలంగా ఉండేదని వివరించారు. దేశంలోని మొత్తం 113 జిల్లాల్లో నక్సల్స్ ప్రభావం ఉండేదని.. దానిని ఇప్పుడు 46 జిల్లాలకు పరిమితం చేశామని తెలిపారు. మోదీ ప్రభుత్వం జమ్ము కశ్మీర్ నుంచి ఈశాన్య రాష్ట్రాల దాకా అంతర్గత భద్రతను సుస్థిరం చేసిందన్నారు. కాగా, చింతన్ శిబిర్‌ను ఉద్దేశించి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. సదస్సులో భాగంగా అంతర్గత భద్రతపై 2047 వరకు కార్యాచరణ ప్రణాళికను, మోదీ ఆగస్టు 15 సందర్భంగా పేర్కొన్న ఐదు ప్రణాళికల గురించి చర్చించనున్నారు.




## భారీ మెజార్టీతో గెలిపించాలి

- మంత్రి కొప్పుల ఈశ్వర్

చండూరు, అక్టోబర్ 27: బీజేపీ ప్రలోభాలకు లొంగకుండా టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. గురువారం మున తాస్కానిగూడెం, శిర్దేపల్లి గ్రామాల్లో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తర్వాత, హైదరాబాద్‌లో ఉన్న ఆయా గ్రామాల ఓటర్లతో నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మళ్లీ మోసపోయి రాజగోపాల్‌కు ఓటేస్తే రెండింతలు నష్టపోతామని మంత్రి కొప్పుల హెచ్చరించారు.

## శ్రీవారి దర్శనానికి 4 గంటల సమయం

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా కొనసాగుతుంది. నాలుగు కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనం కోసం భక్తులు వేచియున్నారు. వీరికి నాలుగు గంటల్లో దర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు నిన్న సూర్యగ్రహణంగా కారణంగా ఆలయం ఉదయం నుంచి రాత్రి వరకు మూసివేశారు. రాత్రి 8.30 నిమిషాలకు సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరవగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నిన్న శ్రీవారిని 25,549 మంది భక్తులు దర్శించుకోగా 9,764 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా నవంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో ఉచిత దర్శన టోకెన్లు బుక్ చేసుకోవాలని కోరారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోస్టల్ కవర్ ఆవిష్కరణ ఆహ్వానం



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27: మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా"పద్మశాలి జాతి రత్న స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమనాయకులు కీ. శే లు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోస్టల్ కవర్ ఆవిష్కరణ వేదిక కర్నాటి గార్డెన్ నందు, ఎల్బీ నగర్. తేది: 28-10-2022 సాయంత్రం 4:30 ముఖ్య అతిధులు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఎంపీ కె లక్ష్మణ్ తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాడమ్ బాబురావు ఈ కార్యక్రమము యావత్ పద్మశాలి సమాజానికి లభించిన గౌరవంగా భావిస్తూ కుల బంధువులు, ప్రముఖులు కొండా లక్ష్మణ్ బాపూజీ అభిమానులు, మేధావులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై ఈ యొక్క కార్యక్రమమును విజయవంతం చేయగలరని తెలంగాణ యునైటెడ్ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంది శ్రీ రాములు కోరారు



## కొయ్యలగూడెంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు

వార్త మిర్రర్ అక్టోబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కేంద్ర (బీజేపీ) ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అనైతికంగా కొనే ప్రయత్నం చేసినందుకు మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఈరోజు నిరసన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు, బీజేపీ అహంకార పూరిత రాజకీయాలను వివరిస్తూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణానికి ఒక ట్రాక్టర్ ఇటుకను ఇప్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అక్టోబర్ 27 వార్త మిర్రర్ కల్వకుర్తి : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులో నివాసం ఉంటున్న విజయలక్ష్మి ఇల్లు వర్షాకాలంలో కూలిపోవడంతో విషయం తెలుసుకొని 10 వేల రూపాయలతో ఒక ట్రాక్టర్ ఇటుక లోడును ఇప్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు ,గణేష్, హసన్, షఫీ తాంద్ర శేఖర్, పాలాది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ఎర్రబెల్లి కుటుంబానికి గండ్ర జ్యోతి పరామర్శ

మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : టిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పూర్ణచందర్ రావు సహోదరుడు ఎర్రబెల్లి జనార్ధన్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు..వరంగల్ రూరల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, మొగుళ్ళపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న, కొరికి శాల గ్రామ సర్పంచ్ దానవేణి రాములు, మేదరమట్ల గ్రామ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, ఎల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పెద్దల రాజేందర్ రెడ్డి తదితరులున్నారు.

## చేనేత మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జిఎస్టిని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



అక్టోబర్ 27 వార్త మిర్రర్ ఆమనగల్ : చేనేత మీద కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ రాసి నిరసన తెల్పిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు



## టీ.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రను తిప్పి కొట్టాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే లను ప్రలోభాలకు గురి చేస్తున్న బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బస్ స్టాండ్ సమీపంలో స్థానిక ప్రజా ప్రతినిధులు బీ.జె.పి డౌన్ డౌన్, నరేంద్ర మోడీ డౌన్ డౌన్, అంటూ నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, తెరాస పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, తెరాస పార్టీ పట్టణ యువజన అద్యక్షులు, కౌన్సిలర్ షైక్ జావీద్, ఉదయ్ భాస్కర్, టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, తెరాస పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, బొడ్డు నంద కిషోర్ యాదవ్, ఉబ్బపల్లీ మధు, పట్టిపాటి నవాబ్, గొంగడి సైది రెడ్డి, ఐల వెంకన్న, సాదినేని శ్రీనివాస్, బల్లెం అయోధ్య, కుప్పాల సుబ్బారావు, తెరాస పార్టీ పట్టణ యువజన ఉపాధ్యక్షులు యరమల్ల దినేష్, ఓరుకొండ కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతల వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీనివాస్, లక్కి సింగ్, రుపావత్ దత్తు నాయక్, ఇమ్రాన్, షైక్ ఇస్మాయిల్, మద్దిరాల సుధాకర్, దొంగర శివ, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి లెటర్ అందజేత: ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా,. తెలకపల్లి వార్త మిర్రర్ 27/10 : తెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బాలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి 2 లక్షల రూపాయల ఎన్ఓసి లెటర్ ని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయ సుధాకర్ మాజీ ఎంపీటీసీ పెద్దపల్లి బంగారయ్య నాయకులు పెద్దపల్లి మురళి పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేసీఆర్ ఆ స్వామిలనే పిలిపించుకుని.. స్క్రిప్టు రాసి అమలు చేస్తున్నారు

### బిజెపి నేతలు చదువు రామచంద్రారెడ్డి, మోరే రవీందర్ రెడ్డి, చేవ్వ శేషగిరి యాదవ్ ల మండిపాటు



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారం తెరాస ఆడుతున్న డ్రామా అని భాజపా రాష్ట్ర కమిటీ సభ్యుడు చదువు రామచంద్రారెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గం కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు చేవ్వ శేషగిరి యాదవ్ లు ఆరోపించారు. గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మునుగోడులో దెబ్బతగులుతోందని హైదరాబాద్ వేదికగా డ్రామాలకు తెరలేపారన్నారు. ఇటీవల దిల్లీ వెళ్లినప్పుడు కేసీఆర్ సదరు స్వామీజీలను పిలిపించుకుని మాట్లాడారని, అక్కడే స్క్రిప్టు రాసి అమలు చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారానికి పూర్తి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ప్రగతిభవన్ నుంచే నడిచిందని, సీఎం కనుసన్నల్లోనే జరిగిందని అన్నారు. ఇందులో సైబరాబాద్ కమిషనర్ నటుడిగా మారారన్నారు. గతంలో మంత్రిపై హత్యాయత్నం అంటూ డ్రామాలు ఆడారని.. అది విఫలమవడంతో ఇప్పుడు సరికొత్త నాటకం ఆడుతున్నారన్నారు. కొన్ని సీన్లు పోలీసులు ముందే రికార్డు చేసి పెట్టుకున్నారని వివరించారు.

**డెక్కన్ కిచెన్ హోటల్ సీసీ ఫుటేజీలు బయటపెట్టాలి..**

ఫిల్మ్‌నగర్‌లో డెక్కన్ కిచెన్ హోటల్‌లో నాలుగు రోజులుగా సీసీ కెమెరా ఫుటేజీలు బయటపెట్టాలని..అలాగే ప్రగతిభవన్ సీసీ ఫుటేజీ బయటపెడితే సీఎం ఆడుతున్న డ్రామా అంతా బయటపడుతుందన్నారు. "మునుగోడుకు చెందిన తెరాస నాయకుడొకరు డెక్కన్ కిచెన్ హోటల్‌లోనే మూడు రోజులుగా మకాం వేశారని, ఫాంహౌస్‌లో కనిపించిన ఆ నలుగురు ఎమ్మెల్యేల్లో ఒకరు ప్రగతి భవన్‌కు రోజు ఉదయం వెళ్లి రాత్రి వస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి స్టేట్‌మెంట్ రికార్డు చేయకుండా ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. వారి నెత్తిమీద రూపాయి పెడితే.. అర్ధరూపాయికి కూడా ఎవరూ కొనరని, ఏడాది అధికారంలో ఉండేందుకు రూ.వంద కోట్లు ఇస్తే.. మీరు కొన్న ఎమ్మెల్యేలకు మూడేళ్లుగా ఎన్ని వందల కోట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి మునుగోడు ఎన్నికల తర్వాత డ్రామా ఆడుదామని కేసీఆర్ ప్లాన్ చేశారని, మునుగోడులో ఓడిపోతామనే భయంతో ఆ ప్లానును ముందుగానే అమలు చేశారని, ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న స్వామీజీ పరిగి వద్ద ఓ ఫాంహౌస్‌లో కొందరిని కలిశారన్నారు.

**నందకుమార్ గుట్కా వ్యాపారి**

గత మూడు రోజులుగా స్వామీజీలు, నందకుమార్, ఎమ్మెల్యేల కాల్ డేటా బయట పెట్టాలని..ఈ మధ్యనే తెరాసలో చేరిన ఓ నాయకుడితో బెంగళూరులో బేరసారాలు జరిగాయని, నందకుమార్ గుట్కా వ్యాపారని..ఆ ఫాంహౌస్ గుట్కా వ్యాపారానికి అడ్డాగా మారిందని, అహంకారం తలకెక్కి భాజపాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే.. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సిటింగ్ జడ్జితో విచారణ చేయించాలని, స్వామీజీలు, సాధుసంతులపై దుర్మార్గమైన ప్రచారం చేస్తున్నారని..సనాతన ధర్మం, హిందూధర్మంపై తప్పుడు సంకేతాలు ఇచ్చే కుట్రలో భాగంగా ఇదంతా జరుగుతుందని దీన్ని హిందూ సమాజం క్షమించదు" అని రామచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి శేషగిరి యాదవులు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్ కు అమ్ముడుపోయిన వ్యక్తి భాజాపాను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు బల్గూరి కిషన్ రావు, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి తిరుపతి, మండల నాయకులు చెల్లోజు నరసింహా చారి, గుండారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో భాజపా పట్టణశాఖ ఆధ్వర్యంలో కేసిఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మదహనం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల.27 : కేసీఆర్ కేటీఆర్ మీకు దమ్ముంటే ఇది డ్రామా కాదు ఇది నిజం అని నిరూపించుకోవాలని మీరు ఎన్ని డ్రామాలు చూపించిన మీరు చూపెట్టిన ఎమ్మెల్యేలను నెత్తిమీద రూపాయి పెట్టి అమ్మకానికి పెట్టిన ఎవరు అర్ధ రూపాయికి కూడా కొనుగోలు చేసే పరిస్థితి ఉండదని వారిని భారతీయ జనతా పార్టీ కాదు కదా చివరికి కేఏ పాల్ ప్రజాశాంతి పార్టీ కూడా కొనుగోలు చేసుకునే పరిస్థితిలో లేదని మీరు మునుగోడు ఉపఎన్నికల్లో ఓడిపోతున్నామని భయంతో బిజెపి నీ బదనం చేయాలని మీకు సంబంధించిన కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి వాళ్లు ఢిల్లీ కేంద్రంగా వచ్చారని అసత్యం చెప్పి వచ్చినవాళ్లు బిజెపి వారు పంపారు అని ప్రచారం చేయడం సిగ్గుచేటు నీకు దమ్ముంటే మా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా ప్రమాణం చేయమని సవాల్ విసిరితే ఇంతవరకు స్పందించని నువ్వు అదేవిధంగా ప్రగతి భవన్ లో గత నాలుగు రోజుల సీసీ ఫుటేజ్ లను మరియు అక్కడ దొరికిన ఎమ్మెల్యేల కాల్ రికార్డులను బయటపెట్టాలని అవసరమైతే సిట్టింగ్ జడ్జిలతో న్యాయ విచారణ చేపించాలని మా నాయకుడు డిమాండ్ చేయడం జరిగింది దానికి సిద్ధమై నువ్వు వెంటనే సవాల్ స్వీకరించాలని ఈ సందర్భంగా నీకు హెచ్చరిస్తూ బిడ్డ కేసీఆర్ నీ పతనం ప్రారంభమైంది నీ కొడుకు ముఖ్యమంత్రి చేయలేకపోతున్నానే బాధతో నీవు ఇలా ప్రవర్తిస్తున్నావని నీకు నీ పార్టీ ఎమ్మెల్యేలకు ఇక మొనగాడ లేదు నీవు నీ కుటుంబము ఎన్ని కుట్రలు పన్నిన ఎన్ని డ్రామాలు వేసిన మీరు జైలుకు వెళ్లక తప్పదు నీ ప్రభుత్వం గద్దె దిగక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తూ మీరు మీ ప్రభుత్వం పేదలను పట్టి పీడిస్తున్నారని అందుకే మీ ప్రభుత్వానికి పేద మధ్యతరగతి ప్రజలు చమరగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని దానికి ఉదాహరణ ఈ మునుగోడు ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి సంబరాలకు సిద్ధమై ఉన్నారనే విషయాన్ని తెలియజేస్తూ వెంటనే రాష్ట్ర ప్రజలందరికీ మీరు నిన్న అసత్య ప్రచారం చేయుటకు డ్రామా తెరలేపిన విషయంపై కేసీఆర్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాసం ప్రసాద్, రచమడుగు శ్రీనివాస్ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు సూదవేని మహేష్, మున్సిపల్ కౌన్సిలర్ మడవేణి నరేష్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బింగి వెంకటేష్,కమాటం ఉదయ్, గుద్దేటి రాజేందర్, కార్యదర్శి ఎర్ర రాజేందర్, పాతర్ల శంకర్. తోట రాజేష్, సంకు నరేందర్, గోపాల్, ప్రేమ, సంతోష్, బీజేవైమ్ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, కంతంశ్రీనివాస్, ధమ్మా సంతోష్,గుద్దేటి శివ, ప్రశాంత్,తోట నరేష్, అరెల్లిసాయి, వెంకట్ రెడ్డిరాజు. బీజేపీ బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై షీ టీం బృందాల అవగాహన సదస్సులు

### సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 కి కాల్ చేయండి




వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 27 : జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం బృందాలు జిల్లాలోని వివిధ కళాశాలలో మరియు బస్టాండ్ లో సైబర్ నేరాలు షీ టీం పనితీరు పై ప్రజలకు మరియు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ మోసానికి గురైనప్పుడు తక్షణమే 1930 కి కాల్ చేయాలని సూచించారు.జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హాట్ స్పాట్ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీస్ నిఘా ఉంచి అమ్మాయిలను,స్త్రీలను ఎవరు వేదించకుండా ,ఒకవేళ ఎవరైనా వేదించినట్లైతే వారిని తక్షణమే పట్టుకొని వారికీ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి,కేసు నమోదుచేసి వారి పై చర్యలు తీసుకుంటుంటామని అన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటీజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, పై అవగాహన కల్పించారు.యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఏ ఎస్ ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడు సభావట్ జంగ్య కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం



ఈరోజు కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్షకొండతండాకు చెందిన సభావట్ జంగయ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే కోర్షకొండతండాకు చేరుకొని మృతుడు జంగ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జంగ్య పార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జంగ్య కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు యాదయ్య భారతమ్మ నరసింహ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య జంగయ్య డైరెక్టర్ లాయక్ అలీ వార్డు సభ్యులు సౌజన్య రాజు సోమ్లా బావోజీ అంజినాయకులు మహేష్ జగన్ ఇర్షాద్ గ్రామ నాయకులు పాల్గొన్నారు

# పూలే,అంబేద్కర్ సేవారత్న అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం



రేగొండ : వార్త మిర్రర్ : అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఏపీజే అబ్దుల్ కలాం,సేవ రత్న,సాహిత్య రత్న నాట్యరత్న,విద్యారత్న,ఉమెన్ లీడర్షిప్ అవార్డుల స్వీకరణకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తామన్నారు. 2022 నవంబర్ 13వ తేదీన ఢిల్లీలో నిర్వహించే కాన్ఫరెన్స్ కు ఇండియా మొత్తంగా 26 రాష్ట్రాల నుండి సుమారుగా 2500 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరుకానున్నట్లు తెలిపారు. ఒకరోజు పాటు నిర్వహించే కాన్ఫరెన్స్ ఉదయం సమయంలో ఇండియాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చించి, మధ్యాహ్న విభాగంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అవార్డులకు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల తో పాటుగా పూలే అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సామాజిక ఉద్యమకారులు సంఘ సేవకులు కవులు రచయితలు గాయకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.






## ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 27 : మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పుట్టపాక గ్రామ ఇన్చార్జి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కోరుట్ల మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ ఫహీమ్, ఉదయాన్నే ఇంటింటి ప్రచారంలో పాల్గొని టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజలు ఎలా ఓటు వేయాలో తెలియజేస్తూ డమ్మీ ఈవీఎంను ఉదాహరణగా చూపుతు వరుస సంఖ్య రెండు నెంబర్ మీద కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు



## ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి అక్టోబర్ 27 వార్తమిర్రర్ : మునుగోడు బై ఎలక్షన్స్ సందర్భంగా నారాయణపూర్ మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారములో భాగముగా ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి స్థానిక సర్పంచ్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



## రాజగోపాల్ రెడ్డిపై వ్యతిరేకతకు చేరికలే నిదర్శనం: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

అక్టోబర్ 27 వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల వేళ టీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉండటం రాజగోపాల్ రెడ్డిపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు అన్నారు. నాంపల్లి మండలంలోని రేవల్లి గ్రామపంచాయతీ లో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## ప్రతి గడపను తట్టి ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ పట్టణ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో తిరుగుతూ ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను ప్రభావితం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని సంక్షేమ ఫలాలు లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటు వేసి బిజెపికి బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కౌన్సిలర్ బండమీది మల్లేష్ భక్తుల స్వామి మాజీ సర్పంచ్ ఎర్రగోని నరసింహ వెంకటేష్ రఘుపతి శివ పాల్గొన్నారు



## మునుగోడు ఉప ఎన్నికల్లో ఈటెల జామునతో కలిసి ప్రచారంలో పాల్గొన్న జిల్లా సీనియర్ నాయకుడు టీ. రవీందర్‌రెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 27 బొల్లారం మున్సిపల్ సర్కిల్ : బొల్లారం మున్సిపల్ సీనియర్ జిల్లా నాయకులు టీ. రవీందర్ రెడ్డి గురువారం మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో హుజరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు ఈటెల రాజేందర్ సతీమణి జామునతో కలిసి ప్రచారంలో పాల్గొని మునుగోడు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా సంస్థ నారాయణపురం మండలంలోని 98వ భూత్ లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అడెల్లి రవీందర్, అమీన్ పూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఆగా రెడ్డి,శ్రవణ్, రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల కులవృత్తిని అవమానించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలి

### పివి శ్యామ్ సుందర్‌రావు



భువనగిరి వార్త మీరర్ : ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ పివి శ్యాంసుందర్రావు గారు చౌటుప్పల్ పట్టణంలోని బత్తుల నారాయణ ఇంట్లో జరిగిన సంఘటనను తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అదేవిధంగా శ్యాంసుందర్రావు గారు మాట్లాడుతూ, నారాయణ నేతన్న ఇంటికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి కులదైవమైనటువంటి మార్కండేయకు సమానంగా కొలిచే మగ్గం పైన కాలుతో తొక్కి మదంతో ఫోటోలకు ఫోజులు ఇచ్చి వైరల్ చేసుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే నరేందర్ గారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని పివి శ్యామ్ సుందర్ రావు గారు డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ మగ్గాన్ని ఒక యంత్రంగా భావించకుండా వారికి అన్నం పెట్టేటువంటి కన్నతల్లిలాంటి ఒక దేవతగా భావిస్తున్న యంత్రము పైన టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఈ విధంగా పాదం మోపడం యావత్తు పద్మశాలీలను కించపరిచిన విధంగా మేము భావిస్తున్నామని తెలిపారు. కాబట్టి వీరిని క్షమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ టీఆర్ఎస్ ఎమ్మెల్యేల మదాన్ని అనిగిదొక్కాలంటే కేవలం బిజెపికే సాధ్యమైతుందని అందుకుగాను అందరూ ఏకమై రాజగోపాల్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నందకుమార్ యాదవ్ గారు, రచ్చ శ్రీనివాస్ గారు, పిట్టల అశోక్ గారు, వనం ధనుంజయ గారు, నేత శ్రీనివాస్, చింతల రామకృష్ణ గారు, ఏలూరి శ్యామ్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు..

## చౌటుప్పల్ టౌన్‌లో బిసి రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం



### "మునుగోడులో బీసీల గోడు" అనే నేపథ్యంతో ..

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27 : బీసీ రాజ్యాధికార సమితి చౌటుప్పల్ టౌన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనుందని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా మునుగోడు ఉపఎన్నికలో బీసీలు ఎవరివైపు? బీసీల స్వాభిమానాన్ని కొనడం రాజకీయ పార్టీలకు సాధ్యమేనా ? మునుగోడు ఉప ఎన్నికలో బీసీలు అవలంభించాల్సిన వ్యూహమేంటి? ఫ్లోరోసిస్ బాధితులు నిరుద్యోగులు, పెరుగుతున్న ధరలు తగ్గుతున్న ఉపాధి అవకాశాల పట్ల ప్రభుత్వాలు ఎందుకు తమ భాధ్యతను విస్మరిస్తున్నాయి నల్గొండ చేనేత ఆత్మహత్య బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిందెవరు? అనే అంశాలపై సుదీర్ఘ చర్చ జరుగును ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు వివిధ కుల సంఘాల ప్రముఖులు, అన్ని పార్టీల లోని బీసీ నాయకులు హాజరు అవ్వనున్నారు ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులు సకాలంలో హాజరయ్యి మీ అమూల్యమైన సహకారాన్ని అందించగలరు బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు

## మునుగోడు గడ్డపై కమలం జెండా ఎగరడం కాయం

వార్త మిర్రర్ అక్టోబర్ 27 : బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం తన సతీమణి లక్ష్మి కొయ్యలగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరిమికొండ అశోక్ తెలియజేశారు లక్ష్మి తో పాటు గ్రామానికి చెందిన దాదాపు 200 మంది ప్రచారం నిర్వహించారని రోజురోజుకు బిజెపి పై ప్రజలకు ఆదరణ పెరుగుతుందని అశోక్ చెప్పారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి గెలుపు తధ్యమని ఈ గెలుపు కోసం ప్రజలందరూ సహకరించాలని ప్రజల ఆశీర్వాదమే రాజగోపాల్ రెడ్డికి ఎంతో బలమని అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోమటిరెడ్డి లక్ష్మి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు, సురికంటి రంగారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ, జెల్ల పాండు, ఇమ్మడి ఈశ్వర్ కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు అని అశోక్ చెప్పారు



# టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

### సర్వేల్ గ్రామంలో నిరసనలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : టిఆర్ఎస్ ఎస్ అభ్యర్థి ని గెలిపించి బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోళ్ళ పర్వంలోకి స్వామిజీలను దింపడం సిగ్గు చేటని,ఇది బీజేపీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆద్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో ధర్నా నిర్వహించారు.బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రధాని మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు ప్రలోభాలు పెట్టి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ చేసిన కుట్రలను తెలంగాణ పోలీసులు బట్టబయలు చేశారని అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ను గెలిపించి బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని కోరారు.బీజేపీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించి తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని నిరూపించాలన్నారు. హిందుత్వ పేరుతో హిందూ మత గౌరవాలను, విశ్వాసాలను బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సమాజం వాటిని తిప్పికొడుతుందని హెచ్చరించారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత స్వరాష్ట్రంలో కేసీఆర్ ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల మనసును గెలుచుకున్నారని, మిగితా రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడ బీజేపీ ఆకర్ష్ పని చేయదని, రానున్న రోజుల్లో కమలం పువ్వు వాడిపోవటం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, సర్పంచ్ బిక్షపతి, టిఆర్ఎస్ నాయకుడు నలపరాజు రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






## ఘట్టుప్పల్ మండలంలో తీగల ఎన్నికల ప్రచారం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27 : మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ఈ రోజు ఘట్టుప్పల్ గ్రామం మరియు ధర్మ తండా లలో ఇంటింటికీ ప్రచారం సాగించడం జరిగింది. ఈ ప్రచారం లో మహేశ్వరం మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి తో కలిసి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి కేశంపేట జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, జి సి సి చైర్మన్ ఆర్.వాల్యా నాయక్, ట్రైక చైర్మన్ ఇస్లవత్ రాంచందర్ నాయక్, మరియు గట్టుప్పల్ గ్రామ సర్పంచ్ కుమారి రో జా రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి హన్మంత్ రెడ్డి, సదానంద్ గౌడ్ పల్లె పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నాంపల్లి మండలం ప్రజలతో టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27 : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో సందర్భంగా తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని కోరుతూ గౌరవ ముఖ్య మంత్రి కేసీఆర్ ఐటీ శాఖా మంత్రి కె టి ఆర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న నాంపల్లి టౌన్, మండలం మరియు మునుగోడు నియోజకవర్గంనకు చెందిన ఓటర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ రోజు ఉదయం సాగర్ రింగ్ రోడ్డులోని పిండి పుల్లారెడ్డి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ లో నివాసముంటున్న నాంపల్లి టౌన్, మండలం మరియు మునుగోడు నియోజకవర్గంనకు చెందిన 1500 మంది ఓటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాసనమండలి సభ్యులు బోడకుంట వెంకటేశ్వర్లు తెరాస పార్టీ మునుగోడు సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచింది అని, ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ కి ఓటు వేసి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్,జిన్నారం విఠల్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సామ రమణా రెడ్డి,జి.వి సాగర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్,సామ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేశ్ గౌడ్, నాంపల్లి జెడ్ పి టి సి. ఏ. వి రెడ్డి , నాంపల్లి సర్పంచ్ కృష్ణా రెడ్డి , నాంపల్లి మండల ఉపాధ్యక్షులు వెంకన్న గౌడ్,తెరాస నాంపల్లి టౌన్ ప్రెసిడెంట్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు




# రాచకొండ అభివృద్ధిపై అన్ని పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వాలి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : రాచకొండ అభివృద్ధిపై అన్ని పార్టీల రాజకీయ నాయకులు స్పష్టమైన హామీ ఇవ్వాలని రాచకొండ రాజప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణకుమార్ అన్నారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతం నుండి నేటి వరకు ఆంధ్ర పాలకుల నుండి నేటి తెలంగాణ పాలకుల వరకు రాచకొండ ప్రాంత అభివృద్ధిపై హామీలు వేస్తూ ఓట్లు వేసుకొని ముఖం చాటేశారూ తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రాచకొండ పై గతంలో ఆంధ్ర పాలకులు ఎంతో నిర్లక్ష్యం కనబరిచారన్నారు. రాచకొండ ప్రాంత ప్రజలు అభివృద్ధిపై 60 వసంతాల నుండి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాం న్నారు. ఇప్పటికైనా మునుగోడు నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేస్తున్న అన్ని పార్టీల నాయకులు రాచకొండ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలను ఓట్లు అడగాలి అన్నారు.రాచకొండ లో ఎత్తిపోతల పథకం ప్రారంభించి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసి 100 కోట్లు కేటాయించా లన్నారు. శివాలయం నిర్మించి అన్ని ఆలయాలకు దారులు వేయించి మంచినీటి సదుపాయాలు కల్పించాలని కోరారు. దళి తులకు గిరిజనులకు కేటాయించిన భూముల పట్టాలు ఇవ్వా లని రాచకొండలో ఆలయాలు పునర్నిర్మాణానికి కట్టడాల ఉద్ధ రణకు రహదారులు వేయడానికి పర్యావరణ ఫారెస్ట్ అధికా రులు అనుమతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరారు.





# గుడిమల్కాపురంలో గడప గడపకు ఈటెల జమున ప్రచారం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గుడిమల్కాపురంలో గడపగడపకు తిరుగుతూ బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున అన్నారు, మండలం లోని గుడిమల్కాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు అనంతరం మహిళలు మంగళహారతులతో బొట్టు పెట్టి ఆమెకు స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ బీజేపీ కి ఓటు వేసి మునుగోడు లో రాజగోపాల్ రెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటును ప్రజలకు చూపిస్తూ అభ్యర్దించారు.ఈ కార్యక్రమంలో అంతటి దన్ రాజ్ గౌడ్, ముద్దంగుల నర్సింహ, బానోవోతు రాజు,ఉడుగు నాగరాజు,ఏనుగు బుచ్చి రెడ్డి,మన్నె నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# చేనేతకు రాష్ట్రం అండగా ఉంటే.. కేంద్రం నడ్డివిడుస్తుంది

## జిఎస్టీ ని ఎత్తివేయకుంటే ఉద్యమమే చేస్తాం.. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్..

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్: చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం విధించనున్న జీఎస్టీని ఎత్తివేయాలని నారాయణపురం మండల కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గురువారం మండల కేంద్రంలో నేత కార్మికులు పోస్ట్ కార్డు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బోల్ల శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని ఎత్తివేసే వరకు ప్రతిరోజు ఏదో రకంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలబడుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నేత కార్మికుల నడ్డి విరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి వెంకటేశం, విడం సాయి, రఘు మా రెడ్డి, సింగం కృష్ణ, పల్లె గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నాయకులు టచ్‌లో ఉన్నారు అంటే ఇదేనా టచ్

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : బిజెపి నాయకులు పదేపదే మాకు టిఆర్ఎస్ నాయకులు టచ్ లో ఉన్నారు అంటుంటే నిన్న జరిగిన సంఘటన నిదర్శమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్. మండలం కేంద్రం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న రాత్రి హైదరాబాదులో లో జరిగిన సంఘటన గురించి బీజేపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి టిఆర్ఎస్ నాయకుల పై,కెసిఆర్ పైన నిందలు మోపుతున్నారని, గతంలో టిఆర్ఎస్ నాయకులు బీజేపీ లోకి వస్తున్నారని బీజేపీ వారే చెప్పారని ఇప్పుడు మాకు సంబంధం లేదని అంటున్నారని విమర్శించారు.టిఆర్ఎస్ నాయకులు మాకు టచ్ లో వున్నారని కేంద్ర రాష్ట్ర బిజెపి నాయకులు పదేపదే చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఒక బీజేపీ నాయకుడు ఎవరైనా బిజెపిలోకి రావాలంటే మునుగోడు ఉప ఎన్నిక పలితం ముందే రమ్మని మీడియాతో తెలిపారని ఇలా ప్రలోభ పెట్టడం బిజెపికి చెల్లిందని అన్నారు.మా టిఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన నమ్మకం ఉందని వారిని ఎప్పుడు అనుమానించలేదని అన్నారు.దేశం మొత్తం ఎమ్మెల్యే లను కొనడం లో దిట్ట బీజేపీ పార్టీ అని బీజేపీ పార్టీ అమిత్ షా నాయకత్వం లో దేశం లో ఏ పార్టీ ఉండొద్దు అనే ధోరణిలో పాలిస్తున్నారని అన్నారు. 18 రాష్ట్రాల్లో బీజేపీ పాలిస్తున్న ఒక్క రాష్ట్రం లోనైనా 2000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి,24 గంటల కరెంటు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. మోడీ పాలనలో ధనికుడు దనికుడే అవుతుండని పేద వాడు పేదవాడి లాగానే ఉంటున్నాడని అన్నారు. మునుగోడు ప్రజలారా ఆలోచించండి బీజేపీ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని కారు గుర్తుకు ఓటేసి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బసవరాజు సారయ్య,స్థానిక సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి, పిఏసీఎస్ చైర్మన్ జంగారెడ్డి,సిపిఐ,సిపిఎం, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు





# కూసుకుంట్లను భారీ మెజారిటీతో గెలిపించాలి

## టీఆర్ఎస్ తోనే మునుగోడు అభివృద్ధి.. వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : టీఆర్ఎస్ తోనే మునుగోడు అభివృద్ధి జరుగుతుందని కుసుకుంట్ల ను భారీ మెజారిటీతో గెలిపించాలని నేషనల్ లేబర్ కోఆపరిటివ్ ఫెడరేషన్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం వాయిలపల్లి గ్రామంలో ఇంటిటికి బొట్టు పెడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు మునుగోడు అభివృద్ధి మలుపు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు.వారి వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రాజగోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని 96వ బూత్ పన్న ప్రముఖులు చిలువేరు జంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

వార్త మిర్రర్ నిఘా ప్రతినిధి : నారాయణపూర్ మండల కేంద్రంలో మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ 96 బూతులో పన్నా ప్రముఖులు చిరువేరు జంగయ్య ఆధ్వర్యంలోఇంటింటికి ప్రచారం సాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అందోలి రవీందర్, అంద రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు శ్రవణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, భూసాల్ రాజు, నాగరాజు, లావణ్య, చిలువేరు జంగయ్య, ఎల నరసింహ, చిరువేరు శీను, చిలువేరు యాదయ్య, చిలువేరు లింగస్వామి, కే కృష్ణ, ఎం కృష్ణ, పి గణేష్ తదితరులు పాల్గొన్నారు



# మునుగోడు గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ

## కేతావత్ భీల్యా నాయక్

మర్రిగూడ అక్టోబర్ 27 వార్త మిర్రర్ : మునుగోడు నియెజకవర్గం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట అని, మునుగోడులో కాంగ్రెస్ పార్టీ సైనికులే ఎక్కువ గా, కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులు గోవర్ధన్ రెడ్డి సేవలే ఎక్కువగా ఉన్నాయని టీపీసీసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్ తెలిపారు..ఆరు నూరైనా కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం అని ధీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవదాస్, అంజయ్య, యాదయ్య, క్రిష్ణయ్య, నర్సింహ్మ, రంజీత్, మెతిరాం, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు....



# భాగ్యనగరంలో నివసిస్తున్న మునుగోడు ఓటర్లు కమలం వైపే మొగ్గు. !

యాదాద్రి వార్తమిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో నగరంలో నివసిస్తున్న మునుగోడు ఓటర్లు ను ఆకట్టుకునే ప్రయత్నంలో కులాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన. ప్రతిరోజు నగర ఓటర్లకు అందుబాటులో లేని టిఆర్ఎస్ నాయకులు నగర ఓటర్లను టిఆర్ఎస్ పార్టీ ఆకట్టుకోలేకపోయింది ప్రతి కాలనీలో ఓటర్లతో సమావేశాలు నిర్వహించి ప్రతిరోజు ఓటర్లకు అందుబాటులో ఉన్న బిజెపి నాయకుల ప్రయత్నం ఫలిస్తుంది మొత్తం మీద నగర ఓటర్లు కమలం వైపే ముగ్గు చూపుతున్నారు. అని తెలుస్తుంది.



# మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ కి ఓటుతోనే గుణపారం చెప్పాలి: బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సుగుణ రెడ్డి నాటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. అధికార పార్టీ టిఆర్ఎస్ కు ఓటుతోనే గుణపాఠం చెప్పాలని అన్నారు అమలుకురాని హామీలతో ప్రజలని మభ్యపెడుతూ మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు నాటి మల్లేష్ గౌడ్

# ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 27 : ఈరోజు చౌటుప్పల్ మండలంలోని మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం దాదాపు 150 మందితో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్టు డిసిసి మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి తెలియజేశారు, ఈ ఎలక్షన్లు రావడానికి ముఖ్య కారణం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన స్వలాభం కోసం తాను ఒక కాంట్రాక్టు దక్కించుకోవడం కోసం ఈ ఎలక్షన్స్ జరుగుతున్నాయని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల వల్ల సామాన్య మానవునికి ఏమి ఒరిగేది లేదని ఈ ఎన్నికల ఖర్చు ప్రతి సామాన్యుడిపై కూడా పడుతుందని ప్రజలందరూ గ్రహించి కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి ఈసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని తూర్పు గూడెం గ్రామంలో ప్రజలను ఉద్దేశించి నల్ల నరేందర్ రెడ్డి మాట్లాడారు ఈ కార్యక్రమంలో నల్ల గోవర్ధన్ రెడ్డి మంద వెంకటరెడ్డి మంద రాజు నీవూరి మహేందర్ రెడ్డి చప్పిడి దామోదర్ రెడ్డి బోరం వెంకటరెడ్డి యాట నాగరాజు యాట ముత్యాలు పగిళ్ల మల్లమ్మ పగిళ్ల పద్మా రెడ్డి యాట గోవర్ధన్ చప్పిడి పద్మ యాట మంజుల తదితరులు పాల్గొన్నారు

# రాజకీయం ఏదైనా స్నేహం ఒకటే..



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఇద్దరు స్నేహితులు ఇతర పార్టీలో కొనసాగుతూ ప్రచారంలో తిరుగుతూ ఒకరినొకరు ఎదురుపడి కలుసుకున్నారు పార్టీలు ఏదైతే మన స్నేహం ఒక్కటే అని ఇద్దరు యువకులు అనుకున్నారు.



# మునుగోడు బరిలో గెలిచేది కాంగ్రెస్ నిలిచేది కాంగ్రెస్ ::: దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

మర్రిగూడ అక్టోబర్ 27 వార్త మిర్రర్ :: మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మునుగోడు బరిలో గెలిచేది కాంగ్రెస్ నిలిచేది కాంగ్రెస్ అని ఆయన అన్నారు.. మునుగోడు ప్రజలంతా కాంగ్రెస్ పరిపాలన కోరుకుంటున్నారని ఆయన తెలిపారు ఈ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉద్యమ నేత చెరుకు సుధాకర్ గౌడ్ పీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి .క్లస్టర్ ఇంచార్జి జగదీశ్వర్ రావు.నర్సారెడ్డి. పీసీసీ నేతలు సిరాజ్ ఖాన్ .నాయిని మాధవరెడ్డి.యూవజన నేత కబీర్ .నర్సిరెడ్డి ,యూవజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన :-జడ్పీటిసి దారిశెట్టి లావణ్య రాజేష్

వార్త మిర్రర్కోరుట్ల 27 : కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మాదాపూర్ గ్రామానికి చెందిన దారిశెట్టి లక్ష్మీనర్సు W/o ఎల్లయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన అటువంటి చెక్కును(17000/-) అందజేసిన జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ ,ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ మనకు అన్ని విధాలుగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ఎంపిటిసి కృష్ణా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## యువతని మద్యానికి బానిసలు గా మార్చకండి. !
## రేపటి ప్రజాప్రతినిధులు వాళ్లే.. విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్.



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నిక ప్రకటన వెలువడిన నుంచి. నేటి వరకు ప్రధాన పార్టీలు. యువతని నాయకుల వెంటేసుకుని ప్రచారాలు చేపిస్తూ సాయంత్రం కాగానే యువతకు మందు తాగిపిస్తూ యువతని మద్యానికి బానిసలుగా చేస్తున్నారు సభలు సమావేశాలు జరిగినప్పుడు విచ్చలవిడిగా మద్యాన్ని కొనుగోలు చేసి యువత చేతిలో పెడుతున్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతుంది. రోజు తాగి వచ్చే పిల్లలను చూసి తల్లిదండ్రులు బాధపడుతున్నారు. ఎన్నికల అనంతరం యువత పరిస్థితి ఏంటి". కూలి నాలి చేసుకునే తల్లిదండ్రులని "మద్యం డబ్బులకు వేధించడం జరుగుతుందని అన్నారు. పార్టీ నాయకులు యువతతో రాజకీయాలు చేయడం తప్పు కాదు. డబ్బుకు మద్యానికి బానిసలు చేయకండి అన్నారు



## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కోరుట్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 27 : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బారీ కుట్రలకు తెరతీసిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఎమ్మెల్యేలు నాట్ ఫర్ సేల్ అంటూ నినాదిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు బిజెపి చేసిన చిల్లరా రాజకీయానికి వ్యతిరేకంగా కోరుట్ల మండల,పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు, ఎంపీపీ తోట నారాయణ, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్,మరియు ఇతర సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రధాని మోడీ, అమిత్ షా పై నిరాధార ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ సీఎం కేసీఅర్ దిష్టి బొమ్మను దహనం

### కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి. కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్ నగర్ వార్త మిర్రర్ : హయత్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం విజయవాడ జాతీయ రహదారిపై మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మా రెడ్డి ,కళ్లెం నవజీవన్ రెడ్డి అధ్వర్యంలో జాతీయ రహదారిపై బైఠాయించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేసిన తర్వాత హయత్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు మరయు వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## సదర్ సమ్మేళనంలో మాజీ బి.యన్.రెడ్డి కార్పొరేటర్..ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27 : బుధవారం రాత్రి ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో దీపావళిని పురస్కరించుకొని యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ నందనవనం, హస్తినాపురం డివిజన్ శుభోదయ కాలని, చంపాపేట్ డివిజన్ సుల్తాన్ వాల్య, చంపాపేట్ డివిజన్ సరూర్నగర్, (మినీ ట్యాంక్ బండ్) పలు ప్రాంతాలు తిరుగుతూ యాదవ సోదరులకు సదర్ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు పలు కాలనీ నాయకులు

## గ్రామ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం

ఈరోజు తేదీ 27-10-2022 నాడు గురువారం రోజు మన ప్రియతమ నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలను వేయడం జరిగింది అల్లాదుర్గం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇ దునూరి సదానందం గ్రామ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది అదేవిధంగా మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారు చేపడుతున్నటువంటి భారత్ జోడో యాత్ర కరపత్రం విడుదల చేయడం జరిగింది అదేవిధంగా జోడయాత్ర కు అల్లాదుర్గం మండల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం అల్లాదుర్గం మండల యువజన అధ్యక్షుడు మహేష్ కురుమ మరియు నాయకుల కనకంటి రవి కరేల బేతాయ కుమ్మరి నర్సింహులు మధు మదర్ గోండ్ల రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తోడు దొంగల దొంగ నాటకం

## కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 27 : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను వందల కోట్లతో ఎర వేసి బిజెపి పార్టీ వారు సంతలో పశువులను కొన్నట్టు బేరమాడుతున్నారని అధికార టిఆర్ఎస్ పార్టీ చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రజలను దృష్టి మరల్చటానికి అని ఎద్దేవా చేశాడు మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని తెలిసి టిఆర్ఎస్ బిజెపి కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించాడు ఇట్టి నాటకాన్ని రక్తి కట్టించడం ద్వారా మునుగోడులో, అయితే బిజెపి లేదంటే టిఆర్ఎస్ పార్టీలలో ఎవరమొ ఒకరము లబ్ధి పొంది కాంగ్రెస్ పార్టీ గెలవకుండా అడ్డుకుందామనే దుర్బుద్ధితో వేసిన ఎత్తుగడ అని ఇరు



పార్టీలకు చెందిన తోడుదొంగలు కలిసి ఆడుతున్న దొంగ నాటకం అని విమర్శించాడు గతంలో ఎమ్మెల్సీ ఎలక్షన్లలో క్రాస్ ఓటింగుకు పాల్పడ్డాడన్న కారణంతో ఒక ఎమ్మెల్యేను ఆరు నెలలపాటు సస్పెన్షన్ లో ఉంచి తిరిగి అదే ఎమ్మెల్యేకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్న చరిత్ర టిఆర్ఎస్ పార్టీదని వీరి చరిత్ర ప్రజలందరికీ తెలిసేనని గుర్తు చేశాడు గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంఖ్యాబలం ఉన్నప్పటికీ ప్రతిపక్షాలకు చెందిన ఎమ్మెల్యేను కొనుగోలు చేసిన నీచ చరిత్ర అని అలాగే బిజెపి పార్టీ పలు రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూల్చిన రక్తపు చరిత్ర అని గుర్తు చేశాడు దొందు దొందేనని ఎద్దేవా చేశాడు గల్లీలో కుస్తీ పట్టినట్టు నటించి ఢిల్లీలో అలింగనాలు చేసుకోవడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అమలు చేస్తున్న పలు నల్ల చట్టాలకు ఎటువంటి సవరణలు సూచించకుండా ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ నేడు ఎలక్షన్ల ముందర నువ్వు కొట్టినట్టు చేయు నేను ఏడ్చినట్లు నటిస్తాననే చందంగా వ్యవహరిస్తుందని పాము బయట ఎన్ని మెలికలు తిరిగినప్పటికీ పుట్టలోకి వెళ్ళేటప్పుడు స్ట్రెయిట్ గానే వెళుతుందని అలాగే ఈ టీఆర్ఎస్ పార్టీ మన రాష్ట్రంలో బిజెపి పార్టీని విమర్శించి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లి వంతనాలు జరిపి ఇరువురికి లబ్ధి జరిగేలా ఒప్పందాలు చేసుకుంటున్నారని ప్రజలందరూ గుర్తించాలని కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని తెలియజేశాడు

## రోడ్డుపై భైటాయించి కేసీఆర్‌కి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ షాపూర్‌నగర్‌లో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలు

వార్త మిర్రర్ అక్టోబర్ 27 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మొయినాబాద్ లోని ఓ ఫార్మ్ హౌస్ లో బీజేపీ పార్టీ పై టీఆర్ఎస్ తెరలేపిన కుట్రలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు షాపూర్ నగర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ ను బీజేపీ నేతలు దహనం చేసారు, అనంతరం రోడ్డుపై భైటాయించి కేసీఆర్ కి వ్యతిరేఖంగా నినాదాలు చేసారు, మునుగోడు లో బీజేపీ గెలుపు లాంఛనమైనందువల్లే టీఆర్ఎస్ పార్టీ కుట్రలకు తెరలేపిందని బీజేపీ నేతలు విమర్శించారు, బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మరని, మునుగోడు ఉపఎన్నికల్లో గెలిచేది, రేపు తెలంగాణాలో అధికారంలోకి వచ్చేది బీజేపీ యేనని బీజేపీ ఓబిసి మోర్చా నాయకులు జేకే శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, దుర్యోధన రావ్, రాజేశ్వర్ రావ్, కంది శ్రీరాములు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పత్తి రఘుపతి, రాజేష్ మిశ్రా, గుబ్బల లక్ష్మీనారాయణ, ఏరువ వెంకట రమణ, కుమ్మరి శంకర్, రాజిరెడ్డి, సుశాంత్ గౌడ్, మేకల సురేష్ రెడ్డి, అరుణ్, మధు, జగన్, పాల కుమార్, దేవర రమేష్, రాంచందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.





## జిన్నారం సియోన్ చర్చి కి రంగుల కోసం సాయం అందించిన ఎన్ ఎమ్ ఆర్ యువసేన

### సర్వ మతాలను గౌరవించే నాయకుడు నీలం మధు ముదిరాజ్

### జిన్నారం సియోన్ చర్చి రంగులకోసం రూ 15,000 వేల రూపాయలు ఆర్థికసాయం

వార్త మిర్రర్ అక్టోబర్ 27 పటాన్ చెరువు నియోజకవర్గం : జిన్నారం మండలం కేంద్రంలోనీ సియోన్ చర్చికి క్రిస్టమస్ పండుగకు చర్చికి రంగుల కోసం చర్చి పాస్టర్ జన్ బాబు ఎన్ ఎమ్ ఆర్ యువసేన ను అడుగగా చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ కీ తెలపగ 15,000 రూపాయలు ఆర్థిక సాయం పంపించారు , జిన్నారం ఎన్ ఎమ్ ఆర్ యువసేన నాయకులు చేతుల మీదగా చర్చి పాస్టర్ కు అందించారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎమ్ ఆర్ యువసేన, సభ్యులు , నీలం సత్యనారాయణ, కావాలి శేకర్, పుట్టి భాస్కర్, మాజీ ఎంపీటీసీ దుబ్బా శ్రీనివాస్, పుట్టి వీరాస్వామి, అంబటి. కృష్ణ, మోర భిక్ష పతి, నిలం రాము, నీలం వెంకటేశ్, ఎందని శ్రీనివాస్, నగరం యాదగిరి పాల్గోన్నారు.

## కేసీఆర్‌కు వచ్చే ఎన్నికలలో ప్రజలే గుణపాఠం చెప్తారు: వి.పాండు యాదవ్

వార్త మిర్రర్ అక్టోబర్ 27 మోజంజాహీ మార్కెట్ సర్కిల్ : గోల్కొండా జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్ పిలుపు మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలు వ్యవహారం లో బీజేపీ పైన బురద చల్లడాన్ని వ్యతిరేకిస్తూ పురాణా పూల్ చౌరస్తా మరియు మోజంజాహీ మార్కెట్ కూడలి లో కేసిఆర్ దిష్టీ బొమ్మ ని దహనం దహనం చేసి అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ అనైతిక రాజకీయ కార్యకలాపాలకి పాల్పడుతున్న బిఆర్ఎస్ కి వచ్చే ఎన్నికలలో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు, ఈ కార్యక్రమం లో మంగలహాట్ కార్పొరేటర్ శశికళ, దాసరిఅనిల్,గోపాల్ వనమాలి,బసంత్,రఘు,సన్నీ, మహేష్,దుర్గేష్,సురేష్ సింగ్,హరినాథ్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బుగ్గ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించాలని పూజ చేసిన బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 27 దుండిగల్ మున్సిపల్ సర్కిల్ : మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండల్ అజిలాపూర్ గ్రామంలో బీజేపీ ప్రచారం లో భాగంగా బిజెపి నాయకులు పీసరి కృష్ణారెడ్డి స్వయంభు వెలసిన పురాతన దేవాలయం శ్రీ బుగ్గ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధించాలని పూజా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి సీతారాంరెడ్డి, ఎం జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నిర్వహించిన సైకిల్ ర్యాలీ

అక్టోబర్ 27 వార్త మిర్రర్ ఆమనగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశానుసారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు ఐక్యత పౌండేషన్ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ ఉపేందర్ ఎస్సై సుందరయ్య ఐక్యత పౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం చంద్రశేఖర్ మరియు కిరణ్ బాలు భీష్మ చింటూ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఉట్టికెక్కిన గ్యాస్ సిలిండర్ అంటూ నిరసన



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: సామాన్య ప్రజలపై పెనుబారమవుతున్న గ్యాస్ సిలిండర్ ధరలను అధికంగా పెంచి మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై నిరసనగా మండలంలో ని చిమిర్యాల గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ అసమర్ధ పాలనకు నిదర్శనం అంటూ 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 2022లో 1105 రూపాయలు చేసిందని కేంద్రంపై ప్రభుత్వం తీరుపై మోడీ చిత్రంతో ఫ్లెక్సీ కలకలం రేపాయి, గ్రామ ప్రజలు స్థానిక నాయకులు వీధుల గుండా బతుకమ్మ బోనాలతో ధరలను తగ్గించాలని ఆట పాట ఆడుతూ విమర్శించారు,మోడీ పెంచిన గ్యాస్ ధరలను పట్టికలతో సామాన్యుడిపై గుడిబండ,నడ్డి విరిసిన మోడీ ప్రభుత్వం అంటూ ఫ్లెక్సీలను పెట్టుకొని చౌరస్తాలో ఆందోళన చేపట్టారు.చెట్టుకు గ్యాస్ సిలిండర్ ని ఉరిలా వేలాడేసి నిరసన వ్యక్తం చేశారు.బీజేపీ నాయకులు ఘర్షన దిగుతున్న సమయంలో సంఘటన స్థలానికి పోలీస్ లు చేరుకొని సంజయించి పంపించడం జరిగింది.అనంతరం సర్పంచ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఇంత ఇబ్బందులకు గురి చేస్తూ కేంద్రానికి కొచ్చామన్న ప్రజాలమీద చిత్త శుద్ధి ఉన్నదా అని ప్రశ్నించారు,ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు

## ఎంతో శ్రమకోర్చి విశ్రాంతి ఉద్యోగులు సావనీర్ విడుదల చేయడం అభినందనీయం



హుజూర్ నగర్ అక్టోబర్ 27 వార్త ప్రతినిధి : తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విశ్రాంత ఉద్యోగుల సావనీర్ రావడం సంతోషకరమైన విషయమని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నిర్వహించిన హుజూర్ నగర్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఉపాధ్యాయ సంఘం నియోజకవర్గస్థాయి సావనీర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తక ఆవిష్కరణ చేసిన హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఉన్న హుజూర్ నగర్ సంఘం సావనీర్ నీ విడుదల చేసి ఘణ కీర్తిని గడించిందని, సావనీర్ విడుదల ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అయినప్పటికీ ఏమాత్రం ఎరవకుండా సంఘ నాయకులు, సావనీర్ విడుదలకు పూనుకోవడం అది ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు.... సావనీర్ ను దాతల సహకారంతో విడుదల చేయడం అంతే సాహసంలో కూడుకున్నదని అన్నారు.. పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అధికారులు, రచయితలు, కవులు, కళాకారులతో, రచనలు, చేయించి సావనీరులో ప్రచురించారు వ్యాపారులకు సంబంధించిన సమాచారం కూడా ఇందులో పొందుపరిచారు. సావనీరును అన్ని వర్గాలు ఆదరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు... రిటైర్డ్ ఉద్యోగులు వెలువరించిన సావునీర్ పట్ల ఆదరభిమానాలు, చూపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన గురువులకు పెద్దలకు ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను... అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు...

## మృతుని కుటుంబానికి ఆర్థిక అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



వార్త మిర్రర్ అక్టోబర్ 27 : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల లక్ష్మయ్య ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తలకొండపల్లి మండల ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ గారి ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మీసాల మధు,మీసాల పరమేష్ ,మీసాల మహేష్, పెంటయ్య, నర్సిహ్మా, రమేష్, డప్పు మహేష్, మీసాలనర్సిహ్మా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిపోతున్న బియ్యం

**పట్టించుకోని జిల్లా అధికారులు మండల అధికారులు..,**

**అధికారుల చేతివాటంతో జోరుగా సాగుతున్న బియ్యం దందా....,**

**డీలర్లే నేరుగా మధ్య దళారులకు అమ్ముకుంటున్న వైనం.....**

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



భూపాలపల్లి : వార్తా మిర్రర్ : టేకుమట్ల చిట్యాల మండలాలలో నిరుపేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని వారికి అందకుండా నోటికాడ బుక్కను లాక్కొని మధ్య దళారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఇతర రాష్ట్రాలకు బియ్యం వ్యాపారులు బియ్యాన్ని తరలిస్తున్నారు ఈ దంద మూడు పువ్వులు ఆరు కాయలు కాస్త ఉంది మండల అధికారుల నుండిమొదలుకొని జిల్లా అధికారుల వరకు బియ్యం దందా చేసే వారికి సహాయ సహకారంగా ఉంటున్నారు వాళ్ళిచ్చే ముడుపులకు ఆశపడి నిరుపేదల నోట్లో మట్టి పోస్తున్నారు ఈ దందాను అరికట్టవలసిన వారే కంచె చేను మేసే చందంగా ఉంది ఇలాంటి అధికారుల పైన క్రిమినల్ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని చెప్పేసి డిమాండ్ చేస్తా ఉన్నాం డీలర్లు నేరుగా మధ్య దళారు వ్యవస్థకు ఆరు రూపాయల కిలో నిరుపేదల దగ్గర నుంచి కొనుగోలు చేసి పది రూపాయలు కిలో అమ్ముకుంటున్నారు బియ్యం దందా చేసేవారు ఇతర రాష్ట్రాలలో 20 రూపాయల కిలో అమ్ముకుంటున్నారు ఆరు కాలం కష్టం చేసిన నిరుపేదలు మాత్రం ఆకలి చావులు చస్తున్నారు బియ్యం దందా చేస్తున్న వారి పైన ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదు ఎందుకంటే వారి వాటా వారికి అందుతుంది కాబట్టి బియ్యం దంతా చేసేవారు గ్రామాలలో దిగబడి తక్కువ రేటుకు బియ్యం కొనుగోలు చేసి అర్ధరాత్రి రెండు తర్వాత లారీలల్లో ఎగుమతి చేసుకొని బియ్యాన్ని తరలిస్తున్నారు వీరు పైన కేసులు నమోదు చేసి ఈ దందా ను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నాము ఈ రెండు మండలాల్లో బియ్యం దందా చేసేవారు స్వేచ్ఛగా చేస్తున్నారు వారి అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిందిగా కోరుతున్నాం ఈరోజు సన్న బియ్యం మార్కెట్లో కొనాలంటే 50 రూపాయలు పలుకుతుంది కాయకష్టం చేసే నిరుపేద వాళ్ళు సన్న బియ్యం కొని తినలేని పరిస్థితిలో ఉన్నారు ఉన్న దొడ్డు బియ్యం అయినా వండుకొని తిని కాయకష్టం చేసుకుంటున్నారు. అలాంటి నిరుపేదల కడుపు కొడుతున్న వారి పైన చర్యలు తీసుకోకుండా ఎందుకు చోద్యం చేస్తున్నారు తక్షణమే దందాను అరికట్టాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాము సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి ఆకునూరు జగన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం



వార్త మిర్రర్ అక్టోబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోబపెట్టిపెట్టి కొనుగోలు చేయడానికి ప్రయత్నించి విఫలమైన ప్రధాని మోదీ ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బీజేపీ నాయకుల వైఖరిని నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కడ్తల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్థానిక హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపలి పరమేష్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రధాని మోదీ, అమిత్ షా దిష్టిబొమ్మలను దాహనం చేసి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది బిజెపి తీరుపై టిఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి జరుకుల దశరథ నాయక్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ , రైతు సమన్వయ సమితిమండ ల అధ్యక్షుడు జోగు వీరయ్య,ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ ,ఉప సర్పంచ్ రామకృష్ణ,మార్కెట్ డైరెక్టర్ లాయక్అలీ,లక్పతి నాయక్ ఇర్షాద్ లాయక్ , మహేష్, బిక్షపతి, నరసింహ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మహారాష్ట్ర, గోవా సహా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చిన దుర్మార్గపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం

**జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,**

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్**



దేవరకొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వం అని జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్ లు అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ లక్ష్యమా? అని హెద్దేవా చేశారు.మహారాష్ట్ర, గోవా సహా పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చిన దుర్మార్గపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని వారు తెలిపారు.తెలంగాణ లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నించి అడ్డంగా దొరికారు అని వారు తెలిపారు.ఒక్కో ఎమ్మెల్యేకు 100 కోట్లు ఆశ చూపారు... ఇన్ని కోట్ల నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది అని వారు అన్నారు.బీజేపీ వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అసహించుకుంటున్నారు అని వారు తెలిపారు ఇక నైనా రాజ్యాంగాన్ని గౌరవించి తమ పద్ధతిని మార్చుకోవాలి అని వారు కోరారు. వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, విరమోని అంజి గౌడ్,పొన్నబోయిన సైదులు,బోడ్డుపల్లి కృష్ణ,నేనావత్ శ్రీను,తౌఫిక్ ఖాద్రీ,రేపని ఇద్దయ్య, మూడవత్ జయప్రకాష్ నారాయణ,ఇలియస్ పటేల్,జెల్ల రేణు గౌడ్,కదరీ సైదులు, చిత్రం ప్రదీప్,సామల రవి,కదరీ తిరపతయ్య, జర్పుల సీతారాం,మాచర్ల అంజయ్య,ఎర్ర విజయ్,కదరీ మల్లేష్,కరాటే వెంకట్,నేనావత్ కళ్యాణ్,గౌని సత్యనారాయణ, నున్సవత్ అభిషేక్, లెండల లక్ష్మీకాంత్,ఉదయ్ కుమార్,గొంగికార్ సురేష్,శివ,అనిల్ పాల్గొన్నారు.



## పనామ గోడౌన్ వద్ద ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 27 : టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు పదవుల ఆశ చూపి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించినందుకు నిరసనగా వనస్థలిపురం డివిజన్ పనామ గోడౌన్ వద్ద ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఇటీ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్బనగోని అజయ్ యాదవ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములయ్య గౌడ్ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు మధు గౌడ్ నవరత్నకుమార్ సోషల్ మీడియా అధ్యక్షులు అబ్దుల్, పరమేష్, రామకృష్ణ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీస్తున్న సిఐ జాల ఉపేందర్



వార్త మిర్రర్ అక్టోబర్ 27 : గ్రామీణ స్థాయిలో విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ నాలుగు మండలాల విద్యార్థిని విద్యార్థులకు చెస్ మరియు క్విజ్ పోటీలను నిర్వహించి,విద్యార్థులను భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దుతూ మరియు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థినీ విద్యార్థులలో పోటీ తత్వాన్ని మరియు నైపుణ్యాన్ని పెంపొందించడానికి మారుమూల గ్రామాలలో నివసిస్తున్న విద్యార్థులకు, యువకులకు స్థానిక శాస సభ్యులు జైపాల్ యాదవ్ సూచనల మేరకు పోలీసు మరియు ఇతర శాఖలలో ఉద్యోగాలు పొందడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాల ఉపేందర్ మరియు సహచరులకు అదేవిధముగా ఈరోజు నిర్వహించిన పోటీలలో బాగముగా విజేతలుగా నిలిచిన కడ్తాల్ గ్రామ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు,ఇతర పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందాలకు కడ్తాల్ గ్రామ ప్రజల తరపున గ్రామపంచాయతీ పాలకమండలి ద్వారా శుభాకాంక్షలు,కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తున్నాం.



## అనిల్ కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటాం దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

కొండ మల్లేపల్లి అక్టోబర్ 27 వార్త మిర్రర్ :: కొండమల్లెపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన నారాయణదాసు అనిల్ ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన అనిల్ కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటాం అని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనిల్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అనిల్ మృతి బాధాకరం అని ఆయన అన్నారు. పార్టీకి లోటు అని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అని ఆయన అన్నారు. ఆయన వెంట రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పసునూరి యుగేందర్ రెడ్డి, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## కీతవారిగూడెం వైన్స్ పై కేసు నమోదు




హుజూర్ నగర్, అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం ఎల్.ఎన్ వైన్స్ పై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు. పాలకీడు మండలం జాన్ పహాడ్ జె.పి వైన్స్ కు సంబంధించిన మద్యం నిల్వలను పట్టుకున్న విజిలెన్స్ పోలీసులు. గతంలో జేపీ వైన్స్ లో భారీగా కల్తీ మద్యం పట్టివేత. ఎల్ఎన్ వైన్స్ లో అక్రమంగా నిలువ ఉంచిన 160 కాటన బీర్లు 96 కాటన్ల లిక్కర్,34లుజు(కల్తీ) మద్యం సీసాలు సీజ్...



## దేవలమ్మ నాగారంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్, వార్త మిర్రర్: మొయినాబాద్ ఫామ్ హౌస్ లో బిజెపిపై జరిగిన కుతంత్రాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు చౌటుప్పల్ మండల దేవులమ్మ నాగారం బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని భయంతో కెసిఆర్ కుటుంబం కొత్త డ్రామాకు తెర లేపారని, ఎన్నికలవేళ మునుగోడు ప్రజల దృష్టి మళ్లించడానికి ఈ కుట్ర పన్నాగం టిఆర్ఎస్ ప్రగతిభవన్లో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

వార్త మిర్రర్ ప్రతినిధి:- 27/10 : జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వానాకాలం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, బుక్ కీపర్స్, ఏఈవోలు, సిట్టింగ్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశమున్నందున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులు కనీస మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏ-గ్రేడు రకం ధాన్యం కు 2,060, సాధారణ రకం ధాన్యం కు 2040 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘాలు, ఐ.కె.పి, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 257 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామానికి ఒకటి ఏర్పాటు చేయాలని, పెద్ద గ్రామం అయితే అవసరం మేరకు రెండు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమను కొలిచే యంత్రాలు, డిజిటల్ కాంటాలు, గోనె సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి వీలుగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ అవసరమైనన్ని లారీలను నడపాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని నాలుగు గంటల లోపు లోడింగ్ చేయాలని, రైస్ మిల్లుల వద్ద 6 గంటల లోపు ఎప్పటికప్పుడు అన్ లోడ్ కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లుల కాంటాల వద్ద తూకంలో అవకతవకలు జరగకుండా చూడవలసినదిగా లీగల్ అండ్ మెట్రాలజీ అధికారికి సూచించారు. 17 శాతం తేమ మించకుండా, తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. సహాయ వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులతో సమన్వయము చేసుకుంటూ కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చేది ఖచ్చితమైన వివరాలు అందించాలని వ్యవసాయాధికారిని ఆదేశించారు. రోజువారి నివేదికను



ఆయా అధికారులు ఇవ్వాలని, సివిల్ సప్లై స్ కార్పొరేషన్ డిఎం కన్ సాలిడేటెడ్ చేసిన నివేదిక ఇవ్వాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎప్పటికప్పుడు లారీలలో తరలించుటకు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, రైతులకు డబ్బులు సకాలంలో వారి ఖాతాలో జమ చేయుటకు ఏ రోజు కారోజు కొనుగోళ్లకు సంబంధించిన ట్రక్ షీట్, టాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. మిల్లులలో ధాన్యం అన్ లోడింగ్ సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం ఇన్చార్జి, సిట్టింగ్ అధికారి, టాబ్ ఎంట్రీ ఇంచార్జి, తదితరులు విధిగా ఉండాలన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు, అదనపు కలెక్టర్ పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు. ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తించాలని,అందరు సమన్వయంతో పనిచేయాలని కోరారు. బయటి నుండి కేంద్రాలకు ధాన్యం రాకుండా నిఘా పెట్టాలని, కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకు అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం వానాకాలం వరి ధాన్యం మద్దతు ధరకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావ్ , జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుగుణ బాయి , డి.ఎస్.ఓ. వనజాత, వ్యవసాయాధికారి నర్సింహ రావ్, డి.సి.ఓ.ప్రసాద్, జిల్లా రవాణాధికారి , మార్కెటింగ్ అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి నగేష్, తహసిల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, ఏ ఈ ఓ లు, బుక్ కీపర్లు, సిట్టింగ్ ఆఫీసర్లు, తదితరులుపాల్గొన్నారు.

# నకిలి పత్తి విత్తనాలు అమ్మిన ఫర్టిలైజర్ చర్యలు తీసుకోవాలి


## నష్టపోయిన రైతులు వ్యవసాయ అధికారికి వినతిపత్రం



చందంపేట, దేవరకొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ : రైతులను మోసం చేసిన ఫర్టిలైజర్ యజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారి లైసెన్సులను రద్దుచేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులు దేవరకొండ వ్యవసాయ అధికారికి గురువారం నాడు వినతిపత్రం అందజేశారు. గత నాలుగు రోజులు కదా నష్టపోయిన పత్తి రైతుల ఆవేదనను ఎవరు పట్టించుకోవడంలేదని వాళ్లు తమ బాధను వ్యక్తం చేశారు.. చందంపేట మండలంలో యాపలపాయి తండా, రేకుల గడ్డ,బుడ్డోని తండా , గ్రామాలలో దాదాపుగా రెండు నుంచి మూడు వేల ఎకరాలలో పత్తి రైతులు నష్టపోయారని యాపలపాయ తండా ఉపసర్పంచ్ నాగేశ్వరరావు నాయక్ అన్నారు.. ప్రతి ఏట ప్రతి ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చేది అని ఆయన అన్నారు. ఈ సంవత్సరంలో కనీసం ఎకరానికి ఒక క్వింటా పత్తి వచ్చే పరిస్థితి లేదని ఆయన వాపోయారు...దేవరకొండలో పలువురు వ్యాపారులు ఇచ్చిన పత్తి విత్తనాలు సరైన దిగుబడి రావడం లేదని , సరైన క్రిమిసంహారక మందులు వాడిన దిగుబడి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపారస్తుల నుండి తీసుకుంటున్న విత్తనాలు మంచి దిగుబడి ఫలితాలు ఇచ్చాయని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఇచ్చిన పత్తి విత్తనాలు నకిలీ విత్తనాలుగా ఉన్నాయని వారు తెలిపారు. వ్యవసాయ అధికారులకు తమ గోడు విన్నవించుకునే సమయం కూడా ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. ఇలాంటి వ్యాపారస్తులపై వ్యవసాయ అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఈ పోరాటాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం కొనసాగిస్తామని వాళ్ళు హెచ్చరించారు. తమ పోరాటానికి ఎటువంటి వాటికైనా సిద్ధమేనని చివరికి తమ ప్రాణాలను పణం గా పెట్టి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మకట్ లాల్,హరి, రమేష్, కృష్ణయ్య,లక్పతి, దాశీ, భాష,శీను,దేవోజి, దౌర్య, చిన్న,ప్రేమ్ కుమార్,సర్దార్ పాల్గొన్నారు...

## ప్రధాన రాజకీపార్టీల అంచనాలు
## తారు మారు మునుగోడు ముందంజలో బీఎస్పీ

వార్త మిర్రర్ అక్టోబర్ 27 : ప్రతిష్టాత్మక జాతీయ సంస్థ (బ్యాలెట్ హౌస్) జరిపిన ఎలక్షన్ ప్రీపోల్ సర్వేలో అబ్బుర పరిచే సత్యాలు బయటపడ్డాయి. మునుగోడు ఓటర్ల మనోగతం వెల్లడి చేసిన విషయాలు ఏమంటే గత మూడు నెలలనుండి అనేక మంది రాజకీయ నాయకులను మరియు వారి వాగ్దనాలను విన్న ఓటర్లు, ఎవరికీ వోట్ చేయాలనే విషయంలో జులై నెలలో కలిగి వున్న దృక్పధాన్ని మార్చుకున్నట్లు కనిపిస్తుంది. ఈ సర్వే బృందం బహిర్గతం చేసిన స్థూల విషయాలు ఏమంటే... అనేకమంది బలహీన వర్గానికి చెందిన ఓటర్లు (బి.సి) లు బహుజన సమాజ పార్టీ వైపు మళ్లుచున్నారు. బి.ఎస్.పి బహుజన వర్గానికి చెందిన అభ్యర్థికి టికెట్ ఇవ్వడం మరియు బి.సి లకు రాజకీయ సాధికారత కల్పించడము ఈ మార్పుకు బలమైన కారణముగా అనిపిస్తుంది. అలానే షెడ్యూల్ కులాల ఓట్లు వివిధ పార్టీల మధ్య చీలే అవకాశం చాలా స్పష్టంగా ఈ సర్వే లో తెలిసినది. కమ్యూనిస్టుల ప్రాభల్యం మరియు కాంగ్రెస్ భావజాలాలు బలంగా వున్న గ్రామాలలో ఓటర్లు చాలామంది డోలామయంలో వున్నారు. వారి ఓట్లు కచ్చితంగా చీలుతాయి. వర్ధమాన యువత వారి



భవిష్యత్తు కు స్థిరమైన పునాదులు వేసే పార్టీ వైపు చూస్తున్నారు కాబట్టి , రాజగోపాల రెడ్డి మరియు కె.సి.ఆర్ పై వారికున్న ఆదరాభిమానాలు పూర్తిగా కనుమరుగు అవుతున్నాయి.



## మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, సినీనటుడు మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్‌ను కలిసిన బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 27 దుండిగల్ మున్సిపల్ సర్కిల్ : మునుగోడు ఉప ఎన్నిక ప్రచారం లో భాగంగా మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, సినీనటుడు మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్ ను కలిసి బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి మాకు అప్పగించిన బూత్ పరిధిలోని ప్రతి ఇంటింటికి పలుమార్లు వెళ్లి కేంద్ర పథకాలను వివరించి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేయాల్సిందిగా ప్రచారం చేసాము అని వివరించాము, ఈ కార్యక్రమంలో యువమోర్చ జిల్లా కన్వీనర్ డి సీతారాంరెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు జంగారెడ్డి బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





**బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలనిఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి**

వార్త మిర్రర్ అక్టోబర్ 27 జీడిమెట్ల సర్కిల్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు నెంబరు 9 ,10 లలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డబ్ల్యూ హెచ్ ఆర్ సి జాతీయ సదస్సుకు బయలుదేరిన డబ్ల్యూహెచ్ఆర్సి సభ్యులు

హుజూర్ నగర్ అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి : వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ సదస్సు గుంటూరు నందు నిర్వహించబడుతున్న సదస్సుకు హుజూర్ నగర్ నుండి డబ్ల్యూహెచ్ఆర్సి సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించితెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ ఇట్టే శ్రీధర్ మాట్లాడుతూ మానవ హక్కులు పొందడం మనిషికి ఎంతో అవసరమని, ఈ హక్కులు పొందడానికి డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఎంతో కృషి చేస్తుందని, అంతేకాకుండా వివిధ రంగాలలో విశేష సేవ చేసినటువంటి వారికి గురువారం హ్యూమానిటీ ఎక్సలెన్స్ అవార్డులు ఇవ్వడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా డబ్ల్యూహెచ్ఆర్సి సలహాదారు కలకుంట్ల సైదులు, జిల్లా సభ్యులు పెండెం శ్రీనివాస్, హుజూర్నగర్ నియోజకవర్గ కార్యదర్శి కాల్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దూదిపాల రుక్మిణమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న ప్రముఖ రాజకీయ వేత్తలు

కొండ మల్లేపల్లి అక్టోబర్ 27 వార్త మిర్రర్: కొండమల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్, పీసీసీ మెంబర్ డాక్టర్"దూదిపాల వేణుధర్ రెడ్డి కి పితృవియోగం. కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో గురువారం నాడు దూదిపాల రుక్మిణమ్మ కు ప్రముఖులు నివాళులర్పించారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగాసు జాను యాదవ్, పీఏ పల్లి ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, లింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతావత్ బీల్యా నాయక్, ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సయ్యద్ మొయిన్ పాషా, అంబేద్కర్ నివాళి అర్పించారు.



## చేనేత మీద కేంద్ర బిజెపి ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

వార్త మిర్రర్ అక్టోబర్ 27 : చేనేత మీద కేంద్ర బిజెపి ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చేనేత జౌలి శాఖ మంత్రి శ్రీ కేటీఆర్ గారి పిలుపుమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పోస్టుకార్డు ద్వారా రాసి నిరసన తెలిపిన ఆమనగల్ చేనేత సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులుగుత్తి బాలస్వామి పాలది పురుషోత్తం ఎంగలి రామయ్య గుత్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## బహుజనుల ఐక్యతే. కెసిఆర్ కుటుంబ పాలననీ ముగింపు పలుకుతుంది: రాజ్యసభ సభ్యులు Dr. కే లక్ష్మణ్.

చౌటుప్పల్ వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో కాకుండా రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బహుజనులు ఐక్యమత్యంతో మెలిగితే కేసీఆర్ కుటుంబ పాలలని అంతం చేర్చని అన్నారు రాజ్యసభ సభ్యులు బిజెపి నాయకులు కే లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ వివేక్ వెంకటస్వామి. ఈటెల రాజేందర్. మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు వాహనాలను వేలం వేసిన బిచ్కుంద ఎక్సైజ్ అధికారులు



పిట్లం: వార్త మిర్ర ర్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఆవరణలో గురువారం నాడు మూడు వాహనాలను వేలం వేసినట్లు ఎక్సైజ్ ఎస్సై అభిషేక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టుకున్న నాలుగు వాహనాలను వేలం కోసం నిర్ణయించగా, పాటాడారులు మూడు వాహనాలకు వేలం పాట పాడారని, ప్రభుత్వ వేలం పాట 63500 కు గాను, పాటాదారులు పోటీపడి 87,938 రూపాయలకు మూడు వాహనాలను పాటాదారులు వేలంపాటలో దక్కించుకున్నారని ఆయన తెలిపారు. వేలం పాటను కామారెడ్డి జిల్లా డిటిఎఫ్ సిఐ పోతా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038